# బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాల వద్ద మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్లు కల్పించడం గురించి వినతి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** అత్యంత వైభవంగా జరిగే మన సాంస్కృతిక పండుగైన బోనాల ఉత్సవాలు ప్రారంభం ఆషాడ బోనాల సందర్భంగా శ్రీరామ కాలనీలో నిర్వహించే బోనాల ఉత్సవాలకు ఆలయాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని జల్ పల్లి బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జల్ పల్లి మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, జల్ పల్లి బీజేపీ అధ్యక్షుడు మనోజ్ కుమార్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దేవాలయాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఆషాడ బోనాల ఉత్సవాల సందర్భంగా జల్ పల్లి సర్కిల్ పరిధిలోని శ్రీరామ కాలనీలో ఆగస్టు 2న బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పోచమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు భక్తులు భారీగా తరలి వస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఆలయాల వద్ద ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాల వద్ద మంచినీటి వసతిని కల్పించి, పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లడం, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, రాత్రిపూట అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు వీలుగా ఆలయాలకు లైటింగ్, పరిసర వీధుల్లో వీధిలైట్లు వెలిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బోనాల ఊరేగింపు సమయంలో తగిన పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కాలనీలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసి, డ్రైనేజీ మురుగు సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ మేరకు స్పందించిన డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు శ్రీరామ కాలనీలో ఉన్న ఆలయాల వద్ద తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనరల్ సెక్రెటరీ ఏ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, బీజేవైఎం నాయకులు శివ తదితరులు

## మసీదులో చిన్నారులకు పండ్ల పంపిణీ -ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు!



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధిపబ్బు ప్రవీణ్** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక నూర్-ఎ-మసీదులో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజాసేవలో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు పండ్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరసానిపల్లి సందీప్, మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బుశిపాక రమేష్, మండల నాయకులు వీణ. షాకిరుద్దీన్, నల్ల నరేష్, బుశిపాక నరేష్, మైనార్టీ నాయకులు అల్తాఫ్, ఆరోన్, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ రాజీనామా చేయాలి: బీఎస్పీ



**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో:** నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని బీఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మిద్దె మహేష్ డిమాండ్ చేశారు. కేంద్ర వైఫల్యం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని, లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## స్వర్ణ గిరిలో ఘనంగా తిరుప్పావడ



**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో గురువారం అర్చక స్వాములు తిరుప్పావడ సేవ నిర్వహించారు. సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్ఛారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.

## కే.ఎల్.ఆర్ ను సన్మానించిన నల్లెంకి ధనరాజ్ గౌడ్



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇన్చార్జి కే.ఎల్.ఆర్ తెలిపారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా నల్లెంకి ధనరాజ్ గౌడ్ ని నియమించిన సందర్భంగా ఆయన మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని డాక్టర్స్ కాలనీ కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ధనరాజ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామన్నారు. కాంగ్రేస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## నీట్ పేపర్ లీక్ పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి




**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య :**నీట్ పేపర్ లీక్ పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని గ్రేటర్ హైదరాబాద్ పి. వై. ఎల్ నగర కార్యదర్శి కొల్లూర్ భీమేష్ అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర శాంతియుత నిరసన చేస్తున్న విద్యార్థి యువకులపై జరిగిన దాడిపై పారదర్శకంగా విచారణ జరిపించాలని, పోలీసులు అమానుష లాఠీ చార్జ్, టియర్ గ్యాస్, దాడిని ఖండించారు. ప్రశ్నించే వారిని అణచివేయడం మోదీ ప్రభుత్వ విధానంగా మారిందని ఆయన విమర్శించారు. నీట్ పేపర్ లీక్‌పై ఇప్పటివరకు ప్రధాని మోదీ స్పందించలేదని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జూలై 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ కు యువజన సంఘాల సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.

## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణకు అడుగులు!

**100 అడుగుల మేర రహదారుల విస్తరణకు ప్రతిపాదనలు**

**అఖిలపక్ష సమావేశంలో ఆర్డీవో సరిత వెల్లడి**



**మన తొలివెలుగు,** ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో: షాద్‌నగర్ పట్టణంలో తీవ్ర ట్రాఫిక్ సమస్యగా మారిన ప్రధాన చౌరస్తా విస్తరణకు ఎట్టకేలకు కదలిక వచ్చింది. చౌరస్తాను 100 అడుగుల మేర విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆర్డీవో ఎన్.ఆర్. సరిత తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలు ఉండటంతో ఫ్రీ లెఫ్ట్ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. విగ్రహాలను గౌరవప్రదంగా మరోచోటికి తరలించి, విస్తరణ అనంతరం ప్రజల డిమాండ్ మేరకు తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఆక్రమణలు తొలగించి, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కమిషనర్ సునీతారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్" పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టిపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సమానమైన అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అకడమిక్ ఇయర్ 2026--2027 కు సంబంధించిన యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ అవసరమైన వస్తువుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యా సంవత్సరానికి కావలసిన స్టూడెంట్ కిట్లు ఇతర మౌలిక అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అటు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు అందంగా తీర్చిదిద్దే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎస్. ఐ. ఆర్ లో కాంగ్రేస్ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జల్ పల్లి 65వ డివిజన్ కాంగ్రేస్ పార్టీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన షేక్ జహంగీర్ ని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ విబేధాలు వీడి అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ కార్యక్రమం వందశాతం పూర్తి అయ్యేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం షేక్ జహంగీర్ మాట్లాడుతూ పార్టీ సూచనల మేరకు ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో పని చేస్తానని తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి మాజీ ఎంపీటీసీ ఆదిల్ల జంగయ్య, కాంగ్రేస్ కార్యకర్తలు నరేందర్, మల్లు, నవాజ్, ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## కొత్తగా ఎన్నికైన డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** కొత్తగా ఎన్నికైన డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలిపారు. నూతన డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంతి హిల్స్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, మీర్ పేట డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చల్లా బాల్ రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు సిద్దాల శ్రీశైలం మర్యాదపూర్వకంగా కేఎల్ఆర్ ను కలిసి సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు. తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పిన కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు. తమకు అప్పగించిన భాధ్యతలను బాధ్యతాయుతంగా ఉండి పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు తెలిపారు. అనంతరం కే.ఎల్.ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడంలో అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలన్నారు. నూతన అధ్యక్షులు పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ముఖ్యంగా సర్ పైన అపోహలు లేకుండా, ప్రజలను చైతన్య పరచి ప్రతి ఓటరు తమ ఓటు హక్కు పొందడానికి అవకాశం కల్పించే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సెక్రటరీ పైలా శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె పాండుగౌడ్ , పరుశరామ్ సైదులు యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

